ప్రజాశక్తి

శనివారం 25 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ముంపు గ్రామాల్లో...

చివరి అవార్డులను త్వరలో ప్రకటిస్తాం

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదు కునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలో ముంపు గ్రామాల్లో చివరి అవార్డు లను ప్రకటిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ తెలిపారు. మండల పరిధిలోని ఇడుపూరు-1, ఇడుపూరు-2 పున రావాస కాలనీలను శుక్రవారం జేసీ సందర్శించారు. అక్కడ ఈ పాటికే జరిగిన పనులను పరిశీలించారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు ముంపు

ముంపు గ్రామంలో పర్యటిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

గ్రామాల్లో నిర్వాసితుల జాబితాను ఇటీవల ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో ప్రకటించినట్లు తెలిపారు. కొందరు అర్హత ఉండీ నిర్వాసితుల గుర్తింపు 2లో

టిడిపికి ఓటు వేశారని బోరు తొలగింపు ....

రైతు ఆత్మహత్యాయత్నం

వార్త మెయిన్ 2లో

పొగాకు కిలో రూ.200

- పొగాకు కొనుగోళ్లు ప్రారంభం
- రైతులు ఆశించిన గిట్టుబాటు ధర రూ.250కిపైనే
- మొదటి రోజునే సీలింగు ధర అమలు చేసిన వ్యాపారులు
- క్వింటాకు రూ.25వేల ధర ఇవ్వాలని రైతు సంఘం డిమాండ్

పొదిలిలో పొగాకు వేలంలో పాల్గొన్న వ్యాపారులు, రైతులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

పొగాకు కిలో గరిష్ట ధర రూ.200 పలికింది. ప్రకాశం రీజియన్ పరిధిలో నాలుగు కేంద్రాల్లో వేలం శుక్రవారం పొగాకు వేలం ప్రారంభమైంది.అన్నిచోట్లా ఇదే ధర తెచ్చిన బేళ్లను పూర్తిగా కొన్నారు. గ్రేడ్ ఏ పొగాకును వేలం కేంద్రాలకు తెచ్చారు. నాలుగు కేంద్రాల్లోనూ కిలో రూ.200 ఇచ్చారు. మొదటి రోజునే సీలింగు ధర అమలులోకి వచ్చింది. రైతులు గిట్టుబాటు ధర రూ.250కిపైనే ఆశించారు. కర్ణాటకలో ప్రస్తుతం ఉన్న గరిష్ట ధరను ఇస్తే ఇక్కడ గిట్టుబాటు అవుతుందని భావించారు. అయితే రైతులు ఆశించిన ధర మాత్రం రాలేదు. మాండూస్ తుఫానుకు రెండు మూడుసార్లు నాట్లు వేశారు.పెట్టుబడి అదనంగా పెట్టాల్సి వచ్చింది. ఎకరాకు పంట నష్టం, అదనపు పెట్టుబడిగా రైతులు లక్షకుపైగానే పెట్టారు.ఇదంతా రావాలంటే ధర ఎక్కువగా ఉండాలని అంచనా వేశారు.అయితే ప్రస్తుతం వేలంలో చూస్తే రైతులకు మంచి ధర వచ్చినట్లు కనిపించినా, గిట్టుబాటు కాదని చెబుతున్నారు. గతేడాది ఆరంభంలో కిలో రూ.185 ఇచ్చారు. వేలం ముగిసేనాటికి రూ.200కు పైగానే ఇచ్చారు.అ యితే ఇపుడు ప్రారంభంలో గతేడాది ముగింపు ధరను ఇచ్చారు. మాండూస్ తుఫాను లేకుంటే ఈ ధర గిట్టుబాటు అయ్యేది. ప్రారంభంలో నాణ్యమైన పొగాకు తెస్తారు. దీనికే ధర ఇవ్వకపోతే భవిష్యత్‌లో ఇస్తారా?లేదా?అన్నదీ సంశయనంగా మారింది. గతేడాది పంట అదనంగా ఏమీలేదు. దీంతో వ్యాపారుల అవసరాల రీత్యా ఆఖరులో ఎగబడి కొన్నారు. రైతులకు నష్టం లేకుండా పెట్టుబడులు వచ్చాయి. ఈఏడాది పెట్టుబడి రూపేణా అదనంగా పెట్టారు. గరిష్ట ధర పెరిగితే తప్ప రైతులకు మేలు జరగదు. కిలోకు మారో రూ.50 అదనంగా ఇస్తేనే బయటపడతారు. పోటీ పెంచాల్సిన బాధ్యత వ్యాపారులపైనే ఉంది. దిగుబడి కూడా తగ్గుతోంది. బోర్డు అనుమతి కన్నా ఎక్కువ వచ్చే అవకాశాలే కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు.ఇక కేంద్రాల వారీగా చూస్తే ఒంగోలు -1 కేంద్రానికి 45 బేళ్లు, పొదిలి వేలం 2లో

నా కుమారుడు ఎలాంటి తప్పూ చేయలేదు

- ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి
- త్వరలోనే వాస్తవాలు తెలుస్తాయి
- రాజకీయ కుట్రలో భాగమే రాఘవరెడ్డిపై కేసు : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీని వాసులురెడ్డి పేర్కొన్నారు. తన కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ మాగుంట మాట్లాడారు. తన తండ్రి 70 ఏళ్ళ క్రితం వ్యాపారాన్ని స్థాపించినట్లు తెలిపారు. వ్యాపా రాలు పది రాష్ట్రాలలో చేస్తున్నా మన్నారు. ఈ వ్యాపారంలో తనకు 50 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. మాగుంట కుటుంబం ఏ రాష్ట్రంలో తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు పెదనాన్న సుబ్బ రామిరెడ్డి పేరు ఎప్పుడూ అప్రతిష్ట పాలు చేయనని, మీకు తలవంపులు తెచ్చే పని కూడా చేయనని చెప్పాడన్నారు. తన కుమారుడిపై నమ్మకం ఉందని, రాఘవరెడ్డి ఎక్కడా తప్పు చేయలేదన్నారు. అందుకే తాను ధైర్యంగా ఉన్నానని, మీరు ధైర్యంగా ఉండండని కుమారుడు భరోసా ఇచ్చినప్పుడు గర్వంగా ఫీలయ్యానన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చి 32 సంవత్సరాలైందని, సుబ్బారామరెడ్డి రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత ఎలాంటి తప్పులు

మాట్లాడుతున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి

చేయకుండా మాగుంట కుటుంబం సజావుగా సాగిపోతుందన్నారు. మాగుంట రాఘవరెడ్డి కేసులో కోర్టులో ఉండటంతో తాను ఏమి మాట్లాడనని, త్వరలోనే వాస్తవాలు అందరికీ తెలియజేస్తామన్నారు. మాగుంట కుటుంబం ఎప్పుడూ తప్పు చేయలేదని, ఈ సమస్యలన్నీ తీరిపోయేలా దేవుని ప్రార్థించండని ఎంపీ మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

రాజకీయ కుట్రలో భాగమే రాఘవరెడ్డిపై కేసు

ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి

రాజకీయ కుట్రలో భాగంగానే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డిని అక్రమంగా కేసులో ఇరికించారని వైసిపి రీజనల్ 2లో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



Qualification Errors

PS No	Sl.No	Name	Gender	Relation Name	Village Name	Address	Qualification
13	552	AYUB	M	KAREEM	Markapur PS 37	JAMIYA MASJID	UG
14	624	BISMILLASHA	M	MAHABOOB BASHA	Markapur PS 52	MADEENA MASZED STREET	SCIENCE
14	625	MAHAMMAD GOUSE	M	NABIRASOOL	Markapur PS 52	MOHAMMAD NAGAR	SCIENCE
14	628	ISMAIL	M	IBRAHIM	Markapur PS 52	NEAR MADEENA	SCIENCE
12	305	NARAHARI GUPTHA	M	RAMA SUSEELA	Markapur PS 63	sivajinagar 5th line	SSC
11	482	VENKATA NAGA DHEERAJ	M	V S MURALI KRISHNA	Markapur PS 65	Gandhi Bazar	SSC
11	766	SURESH	M	KASAIAH	Markapur PS 68	G V RAMANA STREET	SEVENTH
10	987	VENKATA SAI CHAITANYA	M	VENKATA SATYA GANGADHARA RAO	Markapur PS 69	vivekananda school road	UG
10	1213	TADUVAI SAIRAM GUPTA	M	TADUVAI KOTESWARA RAO	Markapur PS 70	VIJAYA TALKIES ROAD, PASAM VARI STREET	UG

పది పాసైనా వారికి ఓటు హక్కు కల్పించిన దృశ్యం

పది పాసైనా.. డిగ్రీ ఫెయిలైనా..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు
- నిబంధనలు పాటించని అధికారులు
- అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గిన వైనం

ప్రజాశక్తి-మార్కాపురం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైపిపి అడ్డ దారులు తొక్కుతోంది. ఎలాగైనా గెలవాలనే కాంక్షతో అధికారుల మెడపై కత్తిపెట్టి అనర్హులకు ఓటు కల్పించేలా వైసిపి నేతలు వ్యవహరించారు. మార్కాపురం నియోజక వర్గంలో ఇలాంటి అక్రమాలు కోకొల్లలుగా జరిగాయి. పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందాలంటే ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇక్కడ మాత్రం ఎలాంటి డిగ్రీలు అవసరమే లేదు. పది పాసైనా. డిగ్రీ ఫెయిలైనా పర్వాలేదన్నట్లు ఇక్కడి అధికారులు వ్యవహరించడం గమనార్హం...!

మార్కాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అనర్హులు ఉన్నారు. పది పాసైనా... డిగ్రీ ఫెయిలైన వారికి అధికారులు ఓటు హక్కు కల్పించారు. ఒకటి కాదు.. రెండు కాదు... వందల సంఖ్యలో అర్హత లేని వారు ఓటుహక్కు పొందినట్లు తెలిసింది.

మార్కాపురం మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య 4,58కి చేరింది. మార్కాపురం మండలంలో 1,20, తర్లుపాడు మండలంలో 888, కొనకనమిట్ల మండలంలో 977, పొదిలి నగర పంచాయతీతో పాటు మండలంలో 2,95 మంది ఓటర్లు ఉన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో ఈ అక్రమాల ఓటర్ల సంఖ్య చాంతాడంతగా ఉంది. ఇక్కడి అధికారులు అధికార పార్టీ నేతలు చెప్పినట్లుగా వ్యవహరించారు. అందుకు నిదర్శనం అర్హత లేని వారికి ఓటు హక్కు కల్పించడమే. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారు చేయడంలో ఈ సారి బిఎల్ఒలుగా సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లను, మహిళా పోలీసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బందిని వినియోగించారు. వారంతా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరించడంతో అనర్హులకు 2లో

రేపటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

హాజరుకానున్న 35,881 మంది విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఈ నెల 26 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 192 పరీక్షా కేంద్రాల్లో 35,881 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో బైపిసి విద్యార్థులు 7,117 మంది, ఎంపిసి విద్యార్థులు 28,772 మంది ఉన్నారు. పరీక్షల వివరాలు, ఏర్పాట్లపై ఇంటర్ విద్య ఆర్ఐఒ జి సునీత శుక్రవారం సాంబశివపేటలోని ఆర్ఐఒ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ నెల 26 నుంచి మార్చి 7 వరకూ, మార్చి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ రెండు దశలుగా పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్షలు ఉంటాయని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐఒ సునీత

విద్యార్థులను అర్ధగంట ముందే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. నిర్దేశిత సమయంలోగా పరీక్షకు హాజరు కావాలని ఆర్ఐఒ సునీత తెలిపారు. విద్యార్థులకు హాల్ టిక్కెట్స్, ల్యాబ్స్‌లో ఇతర ఏదైనా సమస్యలు ఎదురైనా సహాయం కోసం ఆర్ఐఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08632228528 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కేంద్రాలు ఏర్పాటు చేశామని, నిరంతరం సర్వర్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ల వద్ద తప్ప ఎగ్జామినర్లు, ఇతరులు ఎవరి వద్దా సెల్‌ఫోన్లకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లాలో 97 కేంద్రాల్లో 21,261 మంది, బాపట్ల జిల్లా పరిధిలో 25 కేంద్రాల్లో 3,893 మంది, పల్నాడు జిల్లాలో 70 కేంద్రాల్లో 10,727 మంది పరీక్ష రాస్తున్నారు. ప్రైవేటు కాలేజిల్లో ఎక్కడైనా ల్యాబ్‌లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకుండా, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరీక్షల పకడ్బందీ నిర్వహణకు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డివిఇఒలు, అబ్జర్వర్లు నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో డిఇసి మెంబర్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

పొగాకు కిలో రూ.200

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రానికి 27 బేళ్లు, కొండపి వేలం కేంద్రానికి 18 బేళు,, వెల్లంపల్లిలో 18 బేళ్లు పెట్టారు. అన్ని బేళ్లను కిలో రూ.200 కొనేశారు. రానున్న కాలంలో అన్ని బేళ్లకు ఇదే ధర వస్తుందనే నమ్మకం లేదు. అపుడు సగటు ధర తగ్గే అవకాశం ఉంది. ఇచ్చే గరిష్ట ధరను ఎక్కువశాతం బేళ్లకు ఇస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. అందుకు పొగాకు బోర్డు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

క్వింటాకు రూ.25 వేలు ఇవ్వాలి: రైతుసంఘం

పొగాకు క్వింటాకు సగటు రూ.25 వేల ధర ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు డిమాండు చేశారు. వేలం ప్రారంభం రోజునే నాణ్యమైన పొగాకుకు క్వింటాకు రూ.20 వేలు ఇచ్చారని, ఇది రైతులకు నష్టమని అన్నారు. వ్యాపారుల తీరు సమంజసంగా లేదన్నారు. మొదటి రోజునే వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను దోచుకోవడాన్ని ఆయన ఖండించారు. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలన్నారు. మాండూస్ తుఫానుకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కోతకు వచ్చే తోటను పీకేసి మళ్లీ నాట్లు వేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పరిహారం కూడా ఇవ్వకపోగా వ్యాపారులకు స్వేచ్ఛగా దోచుకునే అవకాశం ఇవ్వడం దారుణ మన్నారు. బ్యారన్‌కు ఈఏడాది రూ. 7 నుంచి 8లక్షలు వరకూ పెట్టుబడి పెట్టారన్నారు. ఒక్కసారి క్యూరింగ్ చేయడానికే రూ.60 వేల ఖర్చవు తోందన్నారు. అన్ని రకాలుగా పెట్టుబడులు పెరిగాయన్నారు. ఈ పరిస్థితుల్లో పొగాకు సగటు క్వింటాకు రూ.25 వేలు, మేలిమి రకానికి రూ.27 వేలు ఇవ్వాలని ఆయన కోరారు.

నా కుమారుడు ఎలాంటి తప్పూ చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని శుక్రవారం బాలినేని పరామర్శించారు. అనంతరం పాత్రికేయులతో బాలినేని మాట్లాడారు. మాగుంట కుటుంబం ఎప్పుడూ తప్పుచేయదని స్పష్టం చేశారు. చాలా ఏళ్ళుగా మాగుంట కుటుంబం లిక్కర్ వ్యాపారం చేస్తుందని తెలిపారు. 1991లో జిల్లా రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి విద్య, మంచినీటి సరఫరా లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. 32 సంవత్సరాల మాగుంట కుటుంబ రాజకీయ జీవితంలో జిల్లాలో ఎవరితోను విభేదాలు లేకుండా రాజకీయాలు నడిపారన్నారు. జిల్లా ప్రజలు మాగుంట కుటుంబానికి అండగా ఉంటారని, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంపీ మాగుంట కుటుంబం వెంట నడుస్తామని బాలినేని తెలిపారు. కన్న కుమారుడు అక్రమ కేసులో ఇరుక్కున్నప్పుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి మనస్సు కుదుట పర్చుకుని, మనోధైర్యంతో ఉండాలన్నారు. మంచినీటి, విద్యా దాత, మాగుంట కుటుంబం వెంట వైసిపి శ్రేణులు, జిల్లా ప్రజలు ఉండాలని, మనోధైర్యం కల్పించాలని బాలినేని సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఎఎంసి మాజీ చైర్మన్ అయినాబత్తిని ఘనశ్యాం, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, కఠారి శంకర్, తాతా ప్రసాద్, కుప్పా రంగనాయకులు, బెల్లం సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మిశెట్టి మాధవి, వాయల మోహనరావు పాల్గొన్నారు.

పదిపాసైనా..డిగ్రీ ఫెయిలైనా..

(మొదటి పేజీ తరువాయి)

చోటు దక్కింది. ఒక్క మార్కాపురం మున్సిపాలిటీలో ఎలాంటి డిగ్రీ లేని అనర్హులు 500 మంది వరకూ పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారు.. మార్కాపురం మున్సిపాలిటీలోని 15వ వార్డు సచివాలయ పరిధిలో ఒకరు స్టడీ సర్టిఫికెట్ కాపీని దరఖాస్తుతో జత చేయగా ఓటు హక్కు కల్పించారు. ఆ వక్తి వాస్తవానికి డిగ్రీ పాస్ కాలేదు. 13 సచివాలయ పరిధిలో పదో తరగతి సర్టిఫికెట్ల కాపీలు జతీ చేసినా ఓటు ఇవ్వడం గమనార్హం. మార్కాపురం నియోజకవర్గం అంతటా ఇలాంటి అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ఈ అక్రమాలపై దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

ఇన్‌ఛార్జి వెంకటేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న సల్లూరు అనిల్

వైఎస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా సల్లూరి అనిల్

ప్రజాశక్తి-చీరాల

చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచనల ప్రకారం రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి బాపట్ల జిల్లా వైఎస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షునిగా సల్లూరి అనిల్‌ను నియమిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనిల్ 31వ వార్డు నాయకులతో రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరినీ అధిష్టానం గుర్తించి వారికి పదవులను అందిస్తుందని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన అనిల్‌ను ఆయన అభినందించారు. ఆయన వెంట 31వ వార్డు నాయకులు నూనె శేఖర్‌బాబు వాసుమల్ల రత్నం, బొల్లాపల్లి వెంకట్రావు, బొల్లాపల్లి జాన్, అనిల్ డాని, బత్తుల శీను, నూతల పార్టీ, బుజ్జి, రవి, పూర్ణ, చారి, సుమలత, వీరమ్మ, కిరణ్మయి, సౌభాగ్యం, మాధవి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల్లో చివరి అవార్డులను త్వరలో ప్రకటిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

జాబితాలో లేకపోవడంతో తిరిగి అర్జీలను స్వీకరించినట్లు చెప్పారు. ఆయా అర్జీలను కూడా పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ప్రకటిస్తారని తెలిపారు. ఏ ఒక్క నిర్వాసితుడికి అన్యాయం జరగ కూడదనే భావనతో వస్తున్న అర్జీలను కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. అర్హత కలిగిన వారందరినీ గుర్తించే పనిలో సిబ్బంది ఉన్నారన్నారు. త్వరలో అన్ని ముంపు గ్రామాల్లో చివరి అవార్డు జాబితా ఉండబోతోందన్నారు. నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేసినట్లు చెప్పారు. దేవరాజుగట్టు, వేములకోట నిర్వాసిత కాలనీల్లో మాత్రమే ఇంటి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. మిగిలిన అన్ని నిర్వాసిత కాలనీల్లో పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, వెలిగొండ ప్రాజెక్టు అధికారులు, భూ సేకరణ విభాగం అధికారులు, జనలవనరుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,VENKATA MADHAVI (Old Name) W/o MADHUSUDHANARAO, Resident of D.No :7-6-4, Palla popthuvari Street, PERALA, CHIRALA 523155. I Changed my name to YEDUKONDALA VENKATESWARAMMA Hence forth, I will be known as YEDUKONDALA VENKATESWARAMMA

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

పోస్టరును ఆవిష్కరిస్తున్న ముస్లిములు

మేదరమెట్ల పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ముస్లింల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం ముస్లిం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సయ్యద్ సర్దార్ పఠాన్ మాట్లాడుతూ, ఈ నెల 26వ తేదీన రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం ఒంగోలులో జరుగుతుందని, అనంతరం పద్మావతి ఫంక్షన్ హాలులో ముస్లిములకు సంబంధించి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతుంది. కాబట్టి నియోజకవర్గంలో ఉన్నటువంటి ముస్లిములంతా ఈ కార్యక్రమానికి హాజరు అవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్, రసూల్, హుస్సేన్, అజీమ్, అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

నోటీసు

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO : 1413/2018
OS NO : 473/2015

M.కృష్ణారావు ..... పిటిషనరు
వర్సెస్
N.వెంకటరావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
To
ఆర్2. పుట్టా క్రిష్ణ కుమారి భర్త వేంకటేశ్వర్లు
అర్3. కోటా కృష్ణ రెడ్డి తండ్రి వెంకటేశ్వర రెడ్డి
అర్4. కోటా రామకోటి రెడ్డి తండ్రి ఆది రెడ్డి.
పై వారి అందరి నివాసం ,డోర్ నెంబర్ 3-67, తాళ్లూరు గ్రామం మరియు మండలం ,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మిమ్ములను ప్రతివాదులుగా చేర్పించమని IA NO :1413/2018 పిటీషన్ దాఖలు చేసి ఎన్ని పర్యాయములు నోటీసు పంపించినను మీకు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం తేదీ 6-3-2023 నకు వాయిదా వేసి ఉన్నారు ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేనియెడల పిటిషన్ మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
కరవది రాఘవరావు
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ఒంగోలు

I.A 608/202 &
I.A 979/2022
IN O.S 201/2016

మధ్య–
టంగుటూరి సీతారావమ్మ వగైరాలు ...పిటీషనర్లు
మరియు
టంగుటూరి రామలింగేశ్వరరావు వగైరాలు ...రెస్పాండెంట్లు

నోటీసు

టు–
R2-టంగుటూరి వసంత
వైఫ్ ఆఫ్ నాగేశ్వరరావు –2వ రెస్పాండెంటు
R3–టంగుటూరి వంశీకృష్ణ
సన్ ఆఫ్ నాగేశ్వరరావు –3 వ రెస్పాండెంటు
R4–టంగుటూరి శ్రీనివాసమూర్తి
సన్ ఆఫ్ నాగేశ్వరరావు – 4 వ రెస్పాండెంటు

పై నంబరు దావాలో రెండవ వాది అయిన నాగేశ్వరరావు మరణించగా వారి వారసులుగా పార్టీలుగా చేర్చుటకు రెండు, మూడు, నాలుగు రెస్పాండెంట్లుగా మిమ్ములను చూపించి పై పిటీషన్లు దాఖలు చేసి ఉన్నారు. అందు నిమిత్తం మీకు పలు పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండగా కోర్టులో పై వారి నోటీసు నిమిత్తం తే28-2-2023 దీ వాయిదా వేసి ఉన్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లు సదరు విషయమై ఎటువంటి ఆక్షేపణలు ఉన్నా 28-2-2023 ఉదయం పది గంటల ముప్పై నిమిషాలకు ఖుద్ధునగానీ, వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై కోర్టు వారికి మనవి చేసుకోవలసినది. లేని యడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ -28-2-2023

ఇట్లు
అక్కరాజు నిర్మల్
పిటీషనరు/ వాదుల తరుపున వకీలు
సెల్: 9848546050

అత్యుత్తమ సేవల్లో ఆర్‌టిసి ముందంజ

ఎపిఎస్‌ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె ఆదం సాహెబ్

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడంలో ఎపిఎస్‌ఆర్‌టిసి ముందుంటుందని ఆ సంస్థ నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె ఆదం సాహెబ్ తెలిపారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ స్థానిక ఎపిఎస్ ఆర్‌టిసి బస్టాండ్‌లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇడి ఆదం సాహెబ్ మాట్లాడుతూ ప్రయాణికులతో పాటు ప్రజా సేవకు సంస్థ వనరులను వాణిజ్యానికి కేటాయిస్తుందన్నారు. ఎక్కువగా ఆర్‌టిసి బస్టాండ్‌ల్లోని ఖాళీ స్థలాలను లీజులకు ఇస్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లకు, పదేళ్లకు, 33 సంవత్సరాలకు మూడు కేటగిరీలుగా విభజించి ఖాళీ స్థలాలను అద్దెకు ఇస్తున్నట్లు వివరించారు. నాణ్యత, మన్నిక గల ఆయిల్ సరఫరా చేయడానికి ప్రజల ముందుకు ఐఒసి ద్వారా ముందుకు వచ్చిందన్నారు. కార్గోలో ప్రతి సంవత్సరం రూ.250 కోట్ల రాబడి ఉందన్నారు. రానున్న సంవత్సరానికి రూ.500 కోట్లు పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌టిసి కార్పొరేషన్ వాణిజ్యపరంగా ముందు వరుసలో నిలిచేందుకు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. నెల్లూరు జోన్‌లోనే మొదటి ఫిల్లింగ్ స్టేషను వేటపాలెంలో నెలకొల్పినట్లు చెప్పారు. ప్రజల్లో ఆర్‌టిసి సంస్థ పట్ల ఉన్న ఆదరణ చెక్కు చెదరనిదని అన్నారు. అనంతరం వేటపాలెం బస్‌స్టేషన్‌లో ఫిల్లింగ్ స్టేషన్‌కు పోగా మిగిలిఉన్న ఖాళీ ప్రాంగణం మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని స్థానిక స్బిందిని ఆదేశించారు. ఉదయం 8-45 గంటలకు చీరాల డిపో మేనేజర్ జంజనం శ్యామలకుమారి పూజ చేసి ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేశారు. అనుకున్న సమయానికి రెండు గంటలు ఆలస్యంగా కార్యక్రమం ప్రారంభం కావడంతో ఆర్‌టిసి సంస్థ, ఐఒసి సిబ్బంది మాత్రమే మిగిలారు. ఈ కార్యక్రమంలో డిపిటిఒ వై విజయ్ కుమార్‌రెడ్డి, కమర్షియల్ ఛీఫ్ మేనేజర్ పి చంద్రశేఖర్, డిప్యూటీ సిఎంఇ ఎన్ శ్రీనివాసరావు, రేపల్లె డిఎం సుందరం, అద్దంకి డిఎం రామ్మోహన్‌రావు, బాపట్ల డిఎం అజిత్ కుమారి, నెల్లూరు ఇడి ఆఫీస్ డిఎం దేవరపల్లి శ్రీనివాసరెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ ఎఇ వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ డిఇ శ్రీనివాసులు, ఐఒసి సేల్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్‌టిసి జిల్లా సెక్యూరిటీ ఇన్‌చార్జి కె శ్యామ్‌బాబు పాల్గొన్నారు.

ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించి కారుకు ఆయిల్ నింపుతున్న ఆర్‌టిసి ఇడి

పొలాన్ని ఆక్రమించి.. ఆపై దాడి చేసి..

- తమకు ప్రాణ రక్షణ కల్పించాలని మహిళ వేడుకోలు
- పిట్టలవానిపాలెం మండల ఉపాధ్యక్షుడిపై ఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అండదండలతో పిట్టలవానిపాలెం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఖాజీపాలెం గ్రామానికి చెందిన దెందుకూరి సీతారామరాజు(రాము) అదే గ్రామానికి చెందిన కూసంపూడి దీప అనే తనపై దాడి చేసి తన కుమార్తె కూసంపూడి సుజాతకు చెందిన మూడు ఎకరాల భూమిని కబ్జా చేశాడని ఆరోపిస్తూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు శుక్రవారం దీప బాపట్లలో విలేకరులకు తెలిపారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామ సర్వే నెంబరు275/2ఎలో తన కుమార్తె కూసంపూడి సుజాతకు చెందిన మూడు ఎకరాల భూమి ఉంది. ఈ నెల 22న దెందుకూరి సీతారామరాజు(రాము) తమ పొలాన్ని ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న క్రమంలో తమ పొలాన్ని మీరు దుక్కి దున్నడమేంటని అడ్డగించామన్నారు. దీంతో తమపై దాడి చేసి.. 'నేను అధికారంలో ఉన్నా.. నా ఇష్టం వచ్చినట్లు చేస్తా అడ్డం వస్తే ప్రాణాలు తీస్తా' అని బెదిరించాడు. పొలం వద్దే దుర్భాషలాడుతూ తనపై దాడి చేశాడని పేర్కొన్నారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అండతోనే నేను మీ భూమిని ఆక్రమిస్తున్నాను. ఎవరూ నన్నేమీ చేయలేరని నీకు దిక్కున్న చోట చెప్పుకోమని దాడికి పాల్పడ్డాడు. మహిళనైన నాకు, నా కుమార్తె ప్రాణాలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఇచ్చిన అర్జీలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

మాట్లాడుతున్న కూసంపూడి దీప

ఎవరు తిట్టినా గొడవపడొద్దు

గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు కృష్ణ చైతన్య హితబోధ

ప్రజాశక్తి-పంగులూరు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి, ఇళ్ల దగ్గర చెబుతుంటే ఎవరైనా అడ్డుకొని మిమ్మల్ని తిట్టినా, మీరు కోప్పడకుండా సమన్వయం చేసుకొని, వారితో జాగ్రత్తగా మాట్లాడాలని గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లకు, వైసీపీ అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య హితబోధ చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా కొంతమంది నాతో గొడవ పెట్టుకోవాలని, నన్ను అవహేళన చేయాలని కొంతమంది ప్రయత్నం చేసిన, తాను వారితో సమన్వయంగా మాట్లాడానని చెప్పారు. శుక్రవారం పంగులూరులోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో కృష్ణ చైతన్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే కాలంలో జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి పని చేయాలని కోరారు. మార్చి 18 నుంచి 25వ తేదీ మధ్య మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉంటుందని, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి పనిచేయాలన్నారు. ఇందుకోసం పార్టీ అందించిన మెటీరియల్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. మీరు పార్టీ తరపున పనిచేయాలని, పనిచేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత బీమా, ప్రమాద బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని, దీనితో పాటు పార్టీ సభ్యత్వం, ప్లీనరీకి ఆహ్వానం అందిస్తామని చెప్పారు. అనంతరం డిజిటల్ స్క్రీన్‌పై కార్యక్రమాన్ని ప్రదర్శించారు. సభకు జేసిఎస్ మండల అధ్యక్షుడు రఘురామిరెడ్డి అధ్యక్షత వహించగా, సభలో వైసిపి సేవాదళ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, బాపట్ల జిల్లా పబ్లిసిటీ వింగ్ చైర్మన్ జంపని రవి, పార్టీ మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, పంగులూరు ఎంపీటీసీ నూతలపాటి రాములు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, పంగులూరు సొసైటీ అధ్యక్షులు రావూరి రంగారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

బాపట్ల జిల్లా అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో శుక్రవారం రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి చెందిన మణెమ్మ, బాపూజీ, మరియమ్మ గృహాలు కట్టెల పొయ్యిపై వంట పని చేస్తుండగా మంటలు ఎగిసిపడి పూరిళ్లకు అంటుకుంది. క్షణాల్లో రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోయి భాదితులు కట్టుబట్టలతో మిగిలారు. అటు ప్రభుత్వం, ఇటు దాతలు సహకరించి బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఇల్లు కాలిపోవడంతో సర్వం కోల్పోయిన బాధితురాలు

సైన్స్‌ఫేర్‌లో అద్దంకి విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-అద్దంకి

బాపట్లలోని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అద్దంకి మండల స్థాయిలో ఐదు సబ్ థీమ్స్ నిర్వహించారు. వీటిలో తిమ్మాయపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రదర్శనలో 9వ తరగతి విద్యార్థి షేక్ మహమ్మద్ కుర్షిద్ అఫ్జల్ ప్రదర్శించిన ఫీజు ఎలక్ట్రిసిటీ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ విద్యార్థికి గైడ్ టీచర్‌గా పిఎస్ ఉపాధ్యాయులు ఎస్‌జె శ్రీనివాసరావు వ్యవహరించారు. మరో 9వ తరగతి విద్యార్థి పార్థి సాయి ప్రదర్శించిన మై మదర్స్ హెల్తీ కిచెన్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఏ ధనలక్ష్మి గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు, సైన్సు ఉపాధ్యాయులు జి సునోద్ కుమార్, పి బాబురావు, పి విజయలక్ష్మి, ప్రమీలారాణి, కమిటీ చైర్మన్ అభినందించారు. ఈ మెరిట్‌లో 10వ తరగతిలో ద్వితీయ స్థానంలో నిలిచిన వై ప్రణీత్ 7వ తరగతిలో ద్వితీయ స్థానంలో నిలిచిన రామ్ చరణ్‌లను కూడా అభినందించారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థి

వెంకటేష్‌ను గెలిపించుకుందాం: ఎమ్మెల్యే కరణం

ప్రజాశక్తి-చీరాల: సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆ దిశగా రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డిని, నియోజకవర్గంలో కరణం వెంకటేష్‌ను నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ క్యాంప్ కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారథుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యంగా సమిష్టి కృషి చేసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబును గెలిపించుకోవాలని అన్నారు. గడపగడపకూ కార్యక్రమంలో రాష్ట్ర పరిపాలనపై ప్రజలందరూ హర్షిస్తున్నారని, వెంకటేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు నియోజకవర్గంలో గడపగడపకూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ నిత్యం నియోజకవర్గ ప్రజలతో మమేకమై ఉన్న కరణం వెంకటేష్ ఎంతగానో శ్రమిస్తు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.

తీవ్ర గాయాలపాలైన యువకుడిని అంబులెన్స్‌లోకి ఎక్కిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక జాతీయ రహదారికి దక్షిణం వైపు గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. యువకుడు సైకిల్‌పై వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొన్నట్లుగా క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి పోలీసులు అంచనా వేస్తున్నారు. యువకుడి తల, మెడ భాగంలో గాయాలై తీవ్రంగా రక్తస్రావం జరిగింది. టంగుటూరు ఎస్‌ఐ షేక్ ఖాదర్ బాషా, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద ఘటనను పరిశీలించారు. యువకుడి చిరునామాకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించ లేదని ఎస్‌ఐ తెలిపారు. క్షతగాత్రునికి టంగుటూరు 108 వాహనం ద్వారా ప్రథమ చికిత్స అందించి ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

3ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని దిగువమెట్ట గ్రామ సమీపంలో అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. నంద్యాల నుంచి గిద్దలూరు వైపునకు వేగంగా వస్తున్న కారుకు కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న భార్యా భర్తలిద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నల్గొండ నుంచి గిద్దలూరుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు చెట్టును ఢీకొన్న క్రమంలో కారు ఇంజన్ కారు నుంచి వేరుపడి దాదాపు 50 మీటర్ల దూరంలో పడింది. బెలూన్ల అమరిక ఉన్న కారు కావడం వలన ప్రాణాపాయం తప్పిందని క్షతగాత్రులు తెలిపారు.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

కారు-ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు: కారు ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఉప్పుగుండూరు సమీపంలో శుక్రవారం జరిగింది. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన చందు బ్రహ్మేశ్వరరావు తన ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుంచి చీరాల వైపు వెళుతుండగా అదేక్రమంలో ఉప్పుగుండూరు సమీపం లోకి రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో బ్రహ్మేశ్వరరావవు అక్కడిక్కడే మృతి చెందారు. బ్రహ్మేశ్వర రావు గృహాలలో చిమ్నీ మరమ్మతులు చేసి జీవనం సాగిస్తున్నాడు. వచ్చిన ఆదాయంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతను మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనాధారం కోల్పోయింది. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ వి హరిబాబు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించారు.

బైకు పైనుంచి పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి: బైకు మీద నుంచి పడి వ్యక్తికి గాయాలయిన సంఘటన కొండపి-కట్టావారిపాలెం గ్రామాల మధ్య జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కొండపి గ్రామానికి చెందిన కె యలమందయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కట్టావారిపాలెం గ్రామం నుంచి కొండపికి వస్తుండగా బైకు అదుపు తప్పి కిందపడ్డాడు. యలమందయ్యకు తలకు బలంగా దెబ్బతగలడంతో కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ధర్నా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వికలాంగుల సంఘం నాయకులు

27న మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె: బాపట్ల జిల్లా టీడీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27న జరుగు దివ్యాంగుల మహాధర్నాను జయప్రదం చేయాలని బాపట్ల జిల్లా టీడీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షుడు కొమ్మూరి రాధాకృష్ణమూర్తి కోరారు. రేపల్లె టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, వికలాంగుల పెన్షన్ 3000 నుంచి 5 వేలు చేయాలని, ఎటువంటి షరతులు లేకుండా వివాహ బహుమతి పథకం అమలు చేయాలని, త్రిచక్ర మోటార్ సైకిల్ ఇవ్వాలని, వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు ఇవ్వాలని, 2016 నాటి వికలాంగుల చట్టం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నెల 27న బాపట్ల కొత్త బస్టాండ్ పక్కన గల ధర్నా చౌక్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున వికలాంగులు హాజరుకావాలని రాధాకృష్ణమూర్తి కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు అద్దంకి అబ్రహాం, ప్రధాన కార్యదర్శి మంచాల స్టాలిన్, వికలాంగుల నాయకులు సనకా వెంకట్రామయ్య, మత్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

భావకవి దేవులపల్లికి భావపురిలో నివాళి

ప్రజాశక్తి-బాపట్ల: భావ కవిత్వ ప్రాచుర్యానికి ఎంతగానో కృషి చేసిన దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనలు సాహిత్య లోకంలో సజీవంగానే ఉంటాయని సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపల్ కోటిరాజ్ అన్నారు. శుక్రవారం దేవులపల్లి కృష్ణశాస్త్రి 43వ వర్ధంతిని కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరాజ్ మాట్లాడుతూ నవ్వివోదురు గాక నాకేటి సిగ్గు.. నా ఇచ్ఛయే గాక నాకేటి వెరపు అంటూ భావ కవిత్వ ప్రాచుర్యానికి ఎంతగానో కృషి చేసిన భావ కవితోద్యమకారుడు దేవులపల్లి అని కొనియాడారు. దేవులపల్లి వారి రచనలు వెలుగుందుతూనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, మర్రి మాల్యాద్రిరావు, దివి శ్రీనివాస మూర్తి, కస్తూరి శ్రీనివాసరావు, అల్లురమ్మ, ఆదం షఫీ, ఎన్ కృష్ణ, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ రాధాకృష్ణమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న మాజీ ఎమ్మెల్యే విజయకుమార్

చందనం మొక్క నాటిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మద్దిపాడు: టీడీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాద యాత్ర 300 రోజులు పూర్తయిన సందర్భంగా అన్నంగి గ్రామంలో సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ చందనం మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయంత్ బాబు మండవ, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎన్ అనిల్, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్, గోపీచంద్, పొద కొండయ్య, సుద్దపల్లి అనిల్, కొమ్మాల సుబ్బారావు, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో దేవాలయం?

విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని పలువురి అభ్యంతరం ● వైసీపీలో రెండు గ్రూపులుగా చీలిన గిరిజనులు

ప్రజాశక్తి-పంగులూరు

పాఠశాల ఆవరణలో దేవాలయాన్ని నిర్మించాలనే ప్రతిపాదన పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయం నిర్మించాలని ఒక వర్గం పట్టుబడుతుండగా పాఠశాల ఆవరణలో ఎలా నిర్మిస్తారని మరో వర్గం ప్రశ్నిస్తోంది. అధికార వైసీపీలో ఉన్న గ్రూపు రాజకీయాలు, గిరిజనులను రెండు వర్గాలుగా చీల్చి, వారి వారి ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కాలనీలోనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలోనే వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించాలని ఒకవర్గం పట్టుబడుతుంటే, పాఠశాల ఆవరణలో నిర్మిస్తే విద్యార్థుల చదువుకు ఇబ్బంది ఏర్పడుతుందని, మరోచోట నిర్మిస్తే అందరికీ బాగుంటుందని మరోవర్గం చెబుతోంది. దీంతో ఇప్పటివరకు అరమరికలు లేకుండా, ఐక్యంగా జీవిస్తున్న గిరిజనులు రెండు గ్రూపులుగా విడవడిపోతున్నారు. గ్రామంలో ఉన్న గ్రూపు రాజకీయాలకు గిరిజన కాలనీ వేదికగా మారుతోంది. మండలంలోని రామకూరు గ్రామంలోని గిరిజన కాలనీ సుమారు 35 సంవత్సరాల క్రితం ఏర్పడింది. ప్రస్తుతం ఇక్కడ 100 కుటుంబాల వారు జీవిస్తున్నారు. వ్యవసాయ పనులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నారు. ఈ కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చేటప్పుడు అక్కడ గిరిజనులకు అవసరార్థం 20 సెంట్ల భూమిని ఉంచారు. అందులో ప్రాథమిక పాఠశాలను నిర్మించారు. అయితే

రామకూరు గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాల. గుడి కట్టేందుకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సర్కిల్లో చూడవచ్చు.

ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం, వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించుకునేందుకు ఆ కాలనీకి పది లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ పది లక్షల రూపాయలతో దేవాలయం నిర్మించేందుకు సమరసత సేవా ఫౌండేషన్ అనే పేరుతో ఓ సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం 15 మంది గిరిజనులతో ఒక కమిటీ కూడా ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ చేశారు. అయితే ఆ దేవాలయాన్ని పాఠశాల ఆవరణలోనే నిర్మించాలని వైసీపీలోని ఒక వర్గం అద్దంకి మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య చేత జనవరి నెల 26వ తేదీన శంకుస్థాపన చేయించింది. పాఠశాలలో దేవాలయాన్ని నిర్మిస్తే విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతుందని, గుడిని పాఠశాల ఆవరణలో కాకుండా మరో ప్రదేశంలో నిర్మించుకోవాలని గ్రామంలోని వైసిపి మరోవర్గం చెబుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ గ్రూపు చేతిలో ఉండటం వలన, అక్కడ దేవాలయ నిర్మాణానికి తాము అనుమతి ఇవ్వబోమని పట్టుబట్టారు. దీంతో కాలనీలోని గిరిజనులు రెండు గ్రూపులుగా చీలి ఒక గ్రూపు పాఠశాల ఆవరణలోనే దేవాలయాన్ని నిర్మించాలని, మరో గ్రూపు పాఠశాలలో కాకుండా మరో ప్రదేశంలో నిర్మించాలని పట్టుదలతో ఉన్నారు. దేవాలయాన్ని నిర్మించేందుకు కాలనీకి తూర్పువైపున ఉన్న స్థలాన్ని ఇస్తానని మాజీ సర్పంచి మానం సుబ్బారావు చెబుతున్నప్పటికీ వినకుండా పాఠశాల ఆవరణలోనే దేవాలయం నిర్మించాలని శంకుస్థాపన చేయించారు. పాఠశాల ఆవరణలోనే దేవాలయం నిర్మించాలనే వారు అక్కడ నిర్మించుకునేందుకు పంచాయతీ పర్మిషన్ ఇప్పించాలని ఇప్పటికీ తహశీల్దారు కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే రెండో వర్గం మాత్రం పాఠశాల ఆవరణలో దేవాలయం నిర్మిస్తే విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతుందని, అందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, ఉన్నతాధికారులు అందరి చేత అనుమతి పత్రాలు తీసుకొస్తేనే పంచాయతీ పాలకవర్గం పరిశీలిస్తుందని చెబుతున్నారు. ఇందులో రెండు వర్గాలు వారి వారి మాటలు నెగ్గాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయమై తహశీల్దారు పద్మావతిని, ఎంపీడీవో రమణమూర్తిని, మండల విద్యాశాఖ అధికారి కే నాగభూషణంను 'ప్రజాశక్తి' వివరణ కోరగా పాఠశాల ఆవరణలో దేవాలయాన్ని నిర్మించటం సరైనది కాదని, దీనివల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని, అందువల్ల తాము అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల్లో గిరిజనుల ఓట్లను పొందేందుకే గ్రామంలోని రెండు రాజకీయ పక్షాలు పోటీపడి పనిచేస్తున్నాయని, గిరిజనులపై రెండు వర్గాలకు ప్రేమ లేదని కేవలం ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే గిరిజనులను రెండు గ్రూపులుగా చీలుస్తున్నారని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు.

మరోచోట నిర్మించాలి
రాచూరి వెంకటేశ్వర్లు,
గిరిజన కాలనీవాసి

దేవాలయం పాఠశాల ఆవరణలో నిర్మించడం సరైనది కాదు. ఇక్కడ దేవాలయం నిర్మిస్తే పాఠశాలలో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరోచోట నిర్మించాలి.

కమ్యూనిటీ హాలు నిర్మించాలి
కొత్తపల్లి శ్రీకాంత్,
గిరిజన కాలనీవాసి

పాఠశాల ఆవరణలో కమ్యూనిటీ హాలు నిర్మించుకుంటే కాలనీ వాసులందరికీ ఉపయోగంగా ఉంటుంది. దేవాలయాన్ని నిర్మించుకునేందుకు కాలనీ పక్కనే మరో స్థలం ఉంది. అక్కడ నిర్మించుకుంటే అందరికీ ఉపయోగంగా ఉంటుంది.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన డిపిఒ

ప్రజాశక్తి-మేదరమెట్ల: మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామంలో వివాదాస్పద స్థలాన్ని, గోడ నిర్మాణాన్ని శుక్రవారం డిపిఒ శంకర్ నాయక్ పరిశీలించారు. వివాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ స్థలం విషయమై గొట్టిపాటి సుధారాణి, నేరెళ్ల వెంకటేశ్వర్లు మధ్య వివాదం ఉంది. సీఎం కార్యాలయ దృష్టికి కూడా ఈ సమస్య వెళ్లింది. జిల్లా అధికారులు కలుగజేసుకుని సుధారాణికి దారి ఇచ్చే విధంగా కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఎటువంటి

వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న డిపిఒ శంకరనాయక్

కట్టడాలను నిర్మించకూడదని చెప్పారు. అదే క్రమంలో వెంకటేశ్వర్లు ఆరు మూరల దారి వదిలిపెట్టి గోడను నిర్మించటానికి ప్రయత్నం చేస్తున్న సందర్భంలో గొట్టిపాటి సుధారాణి కంప్లైంట్ చేసిన పిదప డిపిఒ శుక్రవారం వచ్చి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎల్ లక్ష్మీ నారాయణ, ఈఒఆర్‌డి శ్రీలక్ష్మి, మేదరమెట్ల ఎస్ఐ ఎంవి శివకుమార్, స్థానిక పంచాయతీ వీఆర్వో ఆర్ సుబ్బారావు, కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వం

సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి ● కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ పోస్టాఫీసు వద్ద నిరసన

ప్రజాశక్తి-చీరాల

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది అని, బీజేపీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా చివరి బడ్జెట్లో కూడా తీరని అన్యాయం చేశారని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ, ప్రత్యేక హెూదా మరియు విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థల అన్నింటికీ రావాల్సిన నిధులను కేంద్ర బడ్జెట్లో ప్రవేశపెట్టి వాటిని విడుదల చేయాలి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీటికీ, సంక్షేమ పథకాలన్నిటికీ నిధులు తగ్గించి వాటిని

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి

నీరుగారిస్తుందని అన్నారు. అదేవిదంగా విభజన చట్టంలో హామీలు అయిన గిరిజన యూనివర్సిటీ, ఎయిమ్స్, కడప ఉక్కు, సంస్థల వూసేలేవని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కును కూడా అమ్మకానికి పెట్టిన విషయాలను ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. దేశంలో ఆధానీ కార్పొరేట్ కంపెనీల అభివద్ధికి దేశ ప్రజలు మోడీకి ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని దేశ ఖజానాన్ని కొల్లగొడుతు నాశనం చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల శ్రమ, కష్టార్జితంతో వస్తున్న బడ్జెట్ నిధులను కార్పొరేట్ కంపెనీలకే కట్ట పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఇటువంటి బడ్జెట్లను వ్యతిరేకించటమే కాకుండా ఇలాంటి శక్తులు అన్నింటిని ఎదుర్కోవాలంటే ప్రజలందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, జిల్లా కమిటీ సభ్యుల టి కృష్ణ మోహన్, ఆర్ వినోద్, సీహెచ్ మణిలాల్, ఎన్ బాబురావు, ఎం వసంతరావు పి.కొండయ్య, బలహీన వర్గాల సమైక్య నాయకులు గోశాల ఆశీర్వాదం, సయ్యద్ బాబు, ఎల్.జయరాజు బి అగస్టీన్, గోరుముచ్చు సుధాకర్, కె శరత్, సాయి నాగరాణి, పి.సాయిరాం, కె.రాజాలు పలువురు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి

మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డివిమర్శించారు. ఆదానీ అవినీతిని వ్యతిరేకిస్తూ స్థానిక సుందరయ్య భవనంలో దామా శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం నిరసన సమావేశం నిర్వహించారు. సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిపిఎంగా వ్యవసాయ రంగం, సంక్షేమ పథకాలు ,సబ్సిడీలు, ఉపాధి హామీ నిధుల కోతలు, బిజెపి ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్, ఆదాని అవినీతిని వ్యతిరేకిస్తూ నిరసన సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునే విధంగా, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ,ఉపాధి హామీ పథకానికి రెండు పూటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ, గతంలో ఏ విధంగా ఉపాధి హామీ పని ఉండేదో అలా కొనసాగించాలన్నారు. 40 శాతానికి పైగా ప్రజల సంపదంతా కేవలం ఒక శాతం మంది వద్ద పోగుపడిందని సర్వల్ ఆఫ్ ది రిచెస్ట్ ది ఇండియా సప్లిమెంట్ శీర్షికతో విడుదల చేసిన ఆక్స్ ఫామ్ నివేదిక వెల్లడించిందన్నారు. సంపద పన్ను వారసత్వ పన్నులను ప్రవేశపెట్టాలని ,అన్ని నిత్యావసరాలపై ముఖ్యంగా ఆహార ఉత్పత్తులపై జిఎస్‌టిని రద్దు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు నిధుల కేటాయింపు తక్కువగా ఉందని తెలిపారు. అదానీ గ్రూప్ అక్రమాలను బట్టబయలు చేస్తూ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం, పేదరికం ,ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతుండటంతో ప్రజల జీవనోపాధిపై నిరంతరం దాడులు కొనసాగుతు న్నాయన్నారు.. కేంద్ర ప్రభుత్వం తక్షణం పెరుగుతున్న నిరుద్యోగం, దారిద్రం, అసమానలతో జీవనోపాదుల పైదాడులు కొనసాగించడాన్ని నివారించాలన్నారు. ఉపాధి అవకాశాలు సృష్టించే మౌలిక వసతులు ప్రాజెక్టుల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెరగా లన్నారు. అధిక వేతనాలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అపారంగా నిధులు పెంచాలని, పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఆహారం, మందులతో సహా నిత్యవసర వస్తువులపై జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలి కోరారు. ప్రతి పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలన్నారు., 14 రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాలని తెలియజేశారు. సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. ప్రజల పెట్టుబడులు పెట్టే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.రమాదేవి, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి. శ్రీనివాసులు సిపిఎం ఒంగోలు నగర కమిటీ సభ్యులు ఏ. శ్రీనివాసులు, టి. మహేష్, శ్రీరామ శ్రీనివాసరావు, ఎస్‌డి. హుస్సేన్ ,సిపిఎం జిల్లా నాయకులు కెఎఫ్. బాబు, ఉబ్బా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

ఎపి జెఎసి చైర్మన్ బొప్పరాజు

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తున్నట్లు ఎపిజెఎసి చైర్మన్ మరియు ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఎపిఆర్ఎస్ఎ భవనంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం నుంచి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం కేవలం హామీలతో కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. ఉద్యోగులకు రాజ్యాంగ పరంగా ఇచ్చిన హక్కులను కూడా రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఉద్యోగులు తమ భవిష్యత్తు అవసరాలకోసం దాచుకున్న సోమ్మును కూడా ప్రభుత్వం వినియోగించుకొని ఉద్యోగులకు హామీలతో కాలయాపన చేస్తుందన్నారు. ఉద్యోగులకు ఇవ్వవలసిన డిఎ బకాయిలు చెల్లిస్తామని ఇంతవరకు చెల్లించలేదన్నారు. అలాగే పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు కూడా చెల్లించడం లేదన్నారు. అలాగే ప్రతి నెలలా 1న చెల్లించాల్సిన జీతాలు 20వ తేదీ వరకూ ప్రభుత్వం ఇస్తునే ఉందన్నారు. ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి ఉద్యమ కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఉద్యమ కార్యాచరణ కోసం శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఆదివారం అన్ని అనుబంధ సంఘాలతో విస్తృతస్థాయి సమావేశం విజయవాడలో నిర్వహించి తదుపరి కార్యాచరణ విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎపిఆర్ఎస్ఎ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, కోశాధికారి డెనియేల్, విఆర్ఎల సంఘంనాయకుడు కొండయ్య, ఇతర సంఘాల నాయకులు ప్రసన్నకుమార్, ఆంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు వేగవంతం

నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు

స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరం పరిధిలోని త్రోవగుంట సచివాలయం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సిబ్బందిని కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశించారు. త్రోవగుంట సచివాలయాన్ని కమిషనర్ శుక్రవారం సందర్శించారు. వార్డు పరిధిలో టెండర్లు పిలిచి మొదలు కాని పనులు గురించి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొదలు కాని పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం సిబ్బందికి సూచించారు. అనంతరం సచివాలయం పరిధిలో జరుగుతున్న వివిధ రకాల సర్వేలు, ఇంటిపన్నుల వసూళ్ల గురించి సిబ్బందితో సమీక్షించారు. సర్వేలు త్వరగా పూర్తి చేయాలని, మార్చి నెలాఖరుకు ఇంటిపన్నులు అన్నీ వసూలు చేయాలని, యూజర్ ఛార్జీలు వసూలు చేసేందుకు వాలంటీర్లు సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి 30మంది వాలంటీర్లకు గాను 17మందే హాజరు కావడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి రాని వాలంటీర్లకు నోటీసులు ఇచ్చి సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ త్రోవగుంటలో పర్యటించారు. పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఇంటిపన్నులు పెండింగ్ ఉన్నవారితో మాట్లాడారు. కమిషనర్ వెంట ఆడివిజన్ కార్పొరేటర్ సామ్రాజ్యం, కార్పొరేషన్ ఇంజినీర్ కె. మాల్యాద్రి, ఎసిపి కె.వెంకటేశ్వర్లు, ఎంహెచ్ఒ మనోహర్‌రెడ్డి, డిఇఇ రఘురాం, శానిటరీ సూపర్ వైజర్ ఎన్.పిచ్చయ్య ఉన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

భూముల రీసర్వే పూర్తి చేయాలి

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

ప్రజాశక్తి-చీమకుర్తి

భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి లెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. మండల పరిధిలోని జివిఎల్‌పురంలో భూముల రీసర్వేను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అభిషిక్త్ కిశోర్ విఆర్ఒలతో మాట్లాడుతూ రీసర్వేలో ఎదురవుతున్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారానికి సూచనలు, సలహాలు చేశారు. బండ్లమూడి,ఆర్ఎల్‌పురం గ్రామాల్లో నోటిఫికేషన్లు ఇవ్వాలని, మార్చి 8లోపు సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. పిడతలపూడి, బూసరపల్లి,జివిఎల్‌పురం గ్రామాలలో ఈనెల ఆఖరు లోపు రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, సర్వే ఏడీ గౌస్‌బాషా, ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, డిఐఒ ఆనంద్ , తహశీల్దారు పిన్నిక మధుసూధనరావు, డిటీ సాయిశ్రీనివాసరావు, మండల సర్వేయర్ బాలవెంకటరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, సంతోష్, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం

ఎంఇఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులు చేయని మార్కాపురం ఎంఇంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్రావు, సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. మార్కాపురం ఎబిఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులను అక్కడ పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి కాకుండానే ఈనెల 15న విడుదల చేసినటు తెలిపారు. అందులో ఒక టీచర్‌ను దొనకొండ పాఠశాలకు, ఇద్దరు టీచర్‌లను ఒంగోలు ఎబిఎం పాఠశాలకు అనధికారికంగా బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇన్‌కాంటాక్స్ సమయంలో ఆ ఉపాధ్యాయుల బిల్లులు మార్కాపురం ఎంఇఒ తాను కాదు ఒంగోలు ఎంఇఒ చేత చేయించుకోవాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత మార్కాపురం ఎంఇఒపైన, అడ్డగోలు విధానాలకు సహకరిస్తున్న జిల్లా విధ్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఆప్రకటనలో డిమాండ్ చేశారు.

పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డిఎల్‌డిఎ ఇఒ డాక్టర్ కాలేషా తెలిపారు. స్థానిక వైద్యశాలలో చీమకుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాలేషా మాట్లాడుతూ పరిశుభ్రమైన పాల ఉత్పత్తి,కిసాన్ క్రెడిట్ కార్డు,ఆసరా,చేయూతలాంటి ప్రభుత్వ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించాలని పశువైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి,డాక్టర్ సాయి,డాక్టర్ ప్రతాప్‌రెడ్డి,డాక్టర్ చిరంజీవి,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మండల పరిధిలోని జగ్గంబొట్ల కష్ణాపురం మార్కాపురం లోని ఎల్‌వి. ప్రసాద్ కంటి వైద్యశాల వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పల్లెబోయిన గోపాల్ తెలిపారు. వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి ఆపరేషన్ ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పెట్రోల్ బంకులో తనిఖీ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని కనకదుర్గా ఫిల్లింగ్ స్టేషన్‌ను క్వాలిటీ డిఎస్ఒ ఉదయ్‌భాస్కర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పెట్రోలు,డీజిల్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు యజమాని శిద్దా సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-పొదిలి

కొనకనమిట్ల ఎస్ఐ దీపిక తన వివాహ వేడుకలను స్థానిక భవిత కేంద్రంలో విద్యార్థుల నడుమ శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ దీపిక దంపతులు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసరెడ్డి, హాబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఎం.కరీముల్లా బేగ్ పాల్గొని ఎస్ఐ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాలకష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు మంత్రి సురేష్ అభినందనలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.

వైపాలెంలో ఇసుక మాఫియా..!

- ప్రభుత్వ కార్యాలయాలకు సరఫరా చేయకుండా పక్కదారి
- 20 వేల టన్నుల ఇసుక అమ్ముకున్న వైనం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇసుక మాఫియా రాజ్యం మేలుతుంది. గతంలో యర్రగొండపాలెంలో పనిచేసిన పంచాయతీరాజ్ డిఇ, యర్రగొండపాలెంనకు చెందిన మరో నేత కలిసి ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం 20 వేల టన్నులు ఇసుక పక్కదారి పట్టింది. దాని విలువ బహిరంగ మార్కెట్లో రూ. 2 కోట్ల పైగానే ఉంది. ప్రభుత్వ భవన నిర్మాణాలకు సరఫరా చేయకుండా ఇసుకను ఆ ఇద్దరు కలిసి అమ్ముకున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్ద దోర్నాల, పెద్దారవీడు మండలాలలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు టన్ను ఇసుకను రూ.375 చొప్పున ముందస్తు చెల్లింపులు లేకుండా నేరుగా ఇండెంట్లు ఇచ్చి సరఫరా చేస్తోంది. అందుకు విరుద్ధంగా ఇసుక తెచ్చి ఎక్కువ మొత్తానికి ఖద్దరు నేత, పంచాయతీరాజ్ డిఇ కలిసి అమ్ముకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఐదు మండలాల సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వం 45 వేల టన్నులపైగా ఇసుక కేటాయించింది. యర్రగొండపాలెం మండలానికి 14,464 టన్నులు, పుల్లలచెరువు మండలానికి 9578 టన్నులు, త్రిపురాంతకం మండలానికి 13,010 టన్నులు , పెద్ద దోర్నాల మండలానికి 8.906 టన్నులు, పెద్దారవీడు మండలానికి 7,203 టన్నుల చొప్పున ఇండెంట్లను పంచాయతీరాజ్ శాఖ అధికారులు 2020లో జనరేట్ చేశారు. గతంలో పనిచేసిన పంచాయతీరాజ్ డిఇ, యర్రగొండపాలెం నేత కలిసి సచివాలయాలకు, రైతు భరోసా కేంద్రాలకు, హెల్త్ క్లినిక్‌లకు సరఫరా చేయకుండా ప్రభుత్వ ఇండెంట్‌తో 20 వేల టన్నుల ఇసుకను బయట వారికి ఎక్కువ రేటుకు అమ్ముకున్నారు. దీని విలువ ప్రభుత్వ లెక్క ప్రకారం రూ.80 లక్షలు ఉండగా, బహిరంగ మార్కెట్లో అదే ఇసుక రూ.2.50 కోట్లు ఉంటుందని అంచనా. దీనిపై గతంలో కాంట్రాక్టర్లు కలిసి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో విషయం ఇసుక మేతగాళ్ళ అవినీతి బాగోతం వెలుగులోకొచ్చింది. కలెక్టర్ రికార్డుల పరిశీలనలో ప్రాథమిక ఆధారాలు కొన్ని లభించడంతో ఇసుక అక్రమార్కులపై కేసులు పెట్టాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఈ ఇసుక మేతగాళ్ళ మూలంగా కాంట్రాక్టర్లు ఇప్పటికీ బిల్లులు రాక తీవ్రంగా నష్టపోయారు. పైగా అక్రమార్కులు తరలించిన ఇసుక డబ్బులు వారి బిల్లుల నుంచి మినహాయించడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అల్లాడుతున్నారు. ఇంత జరిగినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఇసుక మాఫియా వ్యవహారం ఏం జరుగుతుందో, ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి. వెంకట రత్నం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి. వెంకట రత్నం, టి.రేణుక మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఆఖరి వేతనంలో 50 శాతన్ని పింఛనుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. అంగన్‌వాడీలపై అధికారుల వేధింపులను అరికట్టాలన్నారు. ఎఐటియుసి జిల్లా సెక్రటరీ కాశిం మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల యూనియన్ నాయకులు మల్లి ధనలక్ష్మి, ఆకుల పద్మ, పి.పొట్టి పద్మ, గంట లక్ష్మి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సీతారాంపురం విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎంఇఒ గుర్రం పెద్దిరాజు, సబ్‌ఇన్స్‌పెక్టర్ కష్ణ పావని, టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జివి. సురేష్‌బాబు, మురహరి నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25లోపు ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని రైతులు ఈ నెల 25లోపు ఇకెవైసి చేయించుకోవాలని ఎఒ రంగలక్ష్మీప్రసన్న కోరారు. ఇకెవైసి చేయించుకోని రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు, నష్టపరిహారాన్ని కోల్పోతారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులందరూ ఇకెవైసి చేయించుకోవాలని ఆమె కోరారు.

జైభీమ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సింగరాయకొండ

జైభీమ్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జై భీమ్ పీపుల్స్ జెఎసి జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు, జై భీమ్ పీపుల్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సిరింగుల వెంకటరత్నం, జైభీమ్ పీపుల్ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.కాశింబాబు, పాలేటి పుల్లయ్య, బోధి నాగేశ్వరావు, బోధి చోప్పర శివకష్ట, జైభీమ్ పీపుల్ జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కులాలకు, మతాలకు అతీతంగా పని చేయాలన్నారు. అనంతరం జైభీమ్ పీపుల్స్ జెఎసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దమ్మాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

26న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

సిపిఐ నాయకుడు గాలి సుబ్బరామయ్య వర్ధంతి సందర్భంగా ఈనెల 26న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ

ప్రజాశక్తి-కొండపి

మాట్లాడుతున్న అన్నపూర్ణ

జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ తెలి పారు. మండల పరిధిలోని ఉప్పలపాడు, పెట్లూరు గ్రామాల్లోని జగనన్న లే అవుట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ గృహ నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసుకొనేలా లబ్ధిదారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య, గృహ నిర్మాణ శాఖ అధికారి భూపతి పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** మండల పరిధిలోని గజ్జలకొండ గ్రామ సమీపం లోని జగనన్న లేఅవుట్ లోని గృహ నిర్మాణాలను ఎంపిడిఒ తోట చందన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రతి శుక్రవారం హౌసింగ్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రమేష్ బాబు, హౌసింగ్ ఎఇ చందు, విఇఎలు వెంకట లక్ష్మి, అనిల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

యర్రగొండపాలెం: బైజూస్ ట్యాబ్‌లను ప్రతి శుక్రవారం అప్‌డేట్ చేయాలని ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని బోయలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌పై అవగాహన కలిగించి వాడే విధానం తెలిపారు. ట్యాబ్‌లోని సైన్సు, లెక్కలు, సోషల్ తదితర సబ్జెక్టులలో ఉన్న సిలబస్ పాఠాలు అన్ని విని పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులు ఎంత మేరకు నేర్చుకున్నారో ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ప్రతి శుక్రవారం ప్రధానోపాధ్యాయులందరూ వారి లాగిన్‌లో విద్యార్థులు నేర్చుకున్న శాతాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం బోయలపల్లి, పెద్ద బోయలపల్లి పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇందిరా ప్రసాద్, లక్ష్మీ బాయి, ప్రభాకర్, బైజూస్ మండల నోడల్ పర్సన్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

వెల్లంపల్లిలో పొగాకు వేలం నిర్వహిస్తున్న దృశ్యం

కొండపి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జువ్విగుంట క్లస్టర్ పరిధిలోని జువ్విగుంట, రావెళ్లవారిపాలెంరైతులు 18 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. మొత్తం బేళ్లు అమ్ముడు పోయాయి. 18 బేళ్లకు పొగాకు ధర కిలో రూ.200 పలికింది. పొగాకు వేలంలో 5 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

కిలో పొగాకు రూ.250 వంతున కొనుగోలు చేయాలి : సిపిఎం

పొగాకు రైతులు అప్పుల ఊబిలో నుంచి బయట పడాలంటే కిలో పొగాకు రూ.250 వంతున కొనుగోలు చేయాలని సిపిఎం నాయకుడు కెజె.మస్తాన్ డిమాండ్ చేశారు. పొగాకు కొనుగోళ్లకు ముందు మస్తాన్ మాట్లాడారు. పొగాకు రైతులు ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల కారణంగా అనేక కష్ట నష్టాలకు గురైనట్లు తెలిపారు. పెట్టుబడి కూడా అధికమైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పొగాకు కిలో రూ.250 వంతున కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఆర్ఎం కష్ణశ్రీ పొగాకు కొనుగోళ్ళ ప్రారంభించారు. వేలం కేంద్రానికి చంద్ర పాడు క్లస్టర్ నుంచి 18 పొగాకు బేళ్ళ అమ్మకానికి రాగా అన్ని అమ్ముడు పోయినట్లు ఎవస్ సత్య శ్రీనివాస్ తెలిపారు. పొగాకు క్వింటా ధర రూ.200 పలికినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో బోర్డుమెంబర్లు మారెడ్డి సుబ్బారెడ్డి, పొదవర ప్రసాద్, రైతునాయకుడు ఎన్. వరాహల చౌదరి, గోవిందా రాజులు, రావి ఉమామహేశ్వరరావు,బి.వెంకయ్య, రైతులు పాల్గొన్నారు **పొదిలి :** పొదిలి వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ళ ప్రారంభమయ్యాయి. వేలం కేంద్ర నిర్వహణాధికారి గిరిరాజ్ కుమార్ వేలాన్ని ప్రారంభించారు. మొత్తం 27 పొగాకు బేళ్ళ అమ్మకానికి వచ్చాయి. అన్ని బేళ్ళ అమ్ముడు పోయాయి. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 పలికింది. వేలంలో 8 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం కేంద్ర కార్యా నిర్వహణాధి కారి గిరిరాజ్ కుమార్ తెలిపారు.

నీటి సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గిద్దలూరు

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని రైతులు, ప్రజలు సాగు, తాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని, నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి సాగు, తాగు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్‌కు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని గుండ్లమోటు, రామన్న కత్తువ, రాళ్లవాగు, వెలిగొండ పడమర కాలువ తదితర నీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గిద్దలూరు ఏరియా కార్యదర్శి రామకష్ట, చంద్ర పాల్, ప్రకాశం, ప్రభాకర్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, చిన్న నరసయ్య, మాబు పీరా, మంత్రి నాయక్ పాల్గొన్నారు

అడ్డగోలుగా ఆక్రమణలు.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా దొరికినా కబ్జాదారులు రాబందుల్లా వాలుతున్నారు. దర్జాగా కబ్జా చేస్తున్నారు. అసలే ఇరుకు బజార్లు, పైగా పెరుగుతున్న అక్రమణలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ సెంటర్ నుంచి చావలి సెంటర్ వరకు ఉన్న ఆర్అండ్బి రహదారి పూర్తిగా ఆక్రమణలతో కుచించుకుపోయింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆయా అధికార పార్టీల నాయకులతో ఆక్రమణలు పెరుగుతున్నాయి తప్ప తొలగించిన దాఖలాలు లేవు. చావలి సెంటర్ నుంచి బస్టాండ్ వరకు గురైన ఆక్రమణలతో కనీసం మురుగు బయటికి పారుదల అయ్యే పరిస్థితి కూడా లేదు. గతంలో డ్రైనేజీ నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ఎవరికివారు మనకెందుకులే అనే రీతిలో

రహదారి వెంట ఆక్రమణలు

పట్టించుకోవటం లేదనే ఆరోపణలున్నాయి. ఇదిలాఉండగా ప్రస్తుత ప్రభుత్వ పాలనలో కూడా కొందరు వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకోగా మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే విగ్రహ నిర్మాణాలకు సిద్ధపడ్డారు. ఏ విధంగా అక్రమించుకుంటూపోతే గ్రామం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇదిలాఉండగా ఈ మార్గంలో గృహాలు నిర్మించుకుని జీవిస్తున్న కొందరు పేద వారికి ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలు కూడా కేటాయించింది. కానీ వసతులు లేక గృహ నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సి వస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా పేద వారి విషయం పక్కన పెడితే సంబంధిత అధికారులు కూడా గుట్టుచప్పుడు కాకుండా కొందరు వ్యాపారస్తుల వద్ద నెలవారీ మామూళ్లు తీసుకుని అనధికారిక అనుమతులు ఇస్తున్నట్లు తెలిసింది. అధికారులే కాసులకు కక్కుర్తిపడితే ఇంక ఆక్రమణలు ఎవరు తొలగిస్తారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలపై చర్యలు చేపట్టి గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరుతున్నారు.

ఎంపీ మోపిదేవి వెంకట రమణారావును సత్కరిస్తున్న వైసీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల విభాగం నాయకులు

వికలాంగులకు జగనన్న అండ

- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

బాపట్ల జిల్లా వైసీపీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడుగా నూతనంగా నియమితుడైన చల్లా రామయ్య రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావును శుక్రవారం ఆయన గృహంలో కలిశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి వికలాంగులకు నిరంతరం అండగా నిలుస్తున్నారన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సీఎం జగనన్న వైసిపిలో వికలాంగుల విభాగం ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని తమకు కల్పించినందుకు రామయ్య ఎంపీ మోపిదేవికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శీలం భరత్ (సోమయ్య), అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు జానం మురళీకృష్ణ, వైసీపీ వికలాంగుల నాయకులు షేక్ ఖాదర్వలి, దోవా గోపి పాల్గొన్నారు.

'జొన్నలగడ్డ' సేవలు ప్రశంసనీయం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి-రేపల్లె

గుంటూరు జిల్లాలో జన్మించి, అమెరికాలో 'అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్' (ఎఎపిఐ) అధ్యక్షులుగా పనిచేసిన డాక్టర్ జొన్నలగడ్డ సుధాకర్ తన సతీమణి డాక్టర్ జొన్నలగడ్డ ఉమామహేశ్వరి సహకారంతో మాతృ భూమిని మర్చిపోకుండా పుట్టిన ఊరికి జిల్లాకు రాష్ట్రానికి రెండు దశాబ్దాలుగా కోట్లాది రూపాయలతో ఇతోధిక సేవలు అందించటం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం తన తల్లి దివంగత జొన్నలగడ్డ సత్యవతి దేవి జ్ఞాపకార్థం డాక్టర్ జొన్నలగడ్డ సుధాకర్ రేపల్లె మండలం వడ్డీవారిపాలెం శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం రూ.22 లక్షల విలువచేసే బస్సును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ ప్రజలకు ఎంతగానో సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి చేస్తున్న కృషికి డాక్టర్ సుధాకర్ లాంటి వారు మరింతగా చేయూతనందించాలని కోరారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ తన శ్రేయోభిలాషి ఎన్ఆర్ఐ గరికపాటి సకలయ్యతో పాటు అనేకమంది స్నేహితుల సహకారంతో సేవా కార్యక్రమాలు చేసే అదృష్టం తనకు కలిగిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మట్ట జోత్స్న, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలువురికి గొట్టిపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలంలోని కొంగపాడు గ్రామంలో గుడిపూడి చిరంజీవిరావు వివేకవర్ధిని దంపతుల కుమారుని వివాహం సందర్భంగా వరుడు అశోక్ కుమార్కు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులు

నూతన వధువు దీప్తితో బంధువులు

తెలియజేశారు. మండలంలోని కొంగపాడు గ్రామంలోనే మాలెంపాటి గోవిందరావు భార్య భాగ్యలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జె.పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన రావుల సింగరకొండ శారద దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై వధువు దీప్తిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు గోలి హరిబాబు సోదరుడు గోలి శ్రీరామమూర్తి గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీరామమూర్తి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కొరిశపాడు వల్లూరి బాజీవలి పక్షవాతం బారినపడి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించారు. అదేవిధంగా వల్లూరి నాగూర్ సాహెబ్ గుండె శస్త్రచికిత్స చేయించుకోవడంతో వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు రావినూతల వాసి మోపర్తి లక్ష్మీనారాయణ ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని ఉపాస్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి అనంతరం ఎముకల వైద్యులు డాక్టర్ ప్రకాష్తో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి కోర్టు సముదాయంలో వచ్చేనెల 18 తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి, చైర్మన్ బి బాబునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్లో కుటుంబ తరహా కేసులు మనోవర్తి, గృహహింస, భార్యాభర్తలు కలిసి కాపురం చేసుకునే కేసులు, వినియోగదారుల కేసులు పరిష్కరించబడతాయని అన్నారు. అద్దంకి, బల్లికురవ, జె పంగులూరు, కొరిశపాడు, మార్టూరు, సంతమాగులూరు మండలాలలోని ప్రజలు ఈ లోక్అదాలత్ను వినియోగించుకోవాలని కోరారు.

తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్డబ్ల్యూ పిసి సెంటర్ను మండల స్పెషల్ ఆఫీసర్ అర్చన సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె క్లాప్ మిత్రలతో మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త అనేది ఇంటి నుంచే వేరు కావాలని అన్నారు. ప్రతి ఇంటిలో తడి చెత్త బుట్ట, పొడి చెత్త బుట్ట ఉండే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గృహాల వద్ద నుంచి కూడా సంబంధిత డబ్బాలలో వేసుకోవాలని సూచించారు. అనంతరం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ నీరు నిల్వ లేకుండా చూడాలని, కొబ్బరిబోండాల్లో నీరు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి సుజాత, మండల విస్తరణ అధికారి బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, నితిన్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె: జై భీమ్ భారత్ పార్టీ, ఏపీ ప్రొఫెషనల్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని హెూటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ హాల్లో జరిగే నిరుద్యోగ పోరు-బడ్జెట్ తీరు రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని జై భీమ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ అభ్యర్థి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందల మెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాలుగేళ్లయినా జాబ్ క్యాలెండర్ ఊసే లేదన్నారు. రాష్ట్రంలో ఐటి, పరిశ్రమలు ఏర్పాటు చెయకుండా నిధులు లేని కార్పొరేషన్లు కులానికొకటి ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పించి చదువుకున్న యువతను గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఆదాయం బట్టి బడ్జెట్ రూపొందించాలే గాని బడాయికిపోయి అప్పుల ఊబిలో కురుకుపోయేలా ఉండకూడదన్నారు. వ్యయసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు ఆధారంగా నిధులు కేటాయించి ఆయన యువతను పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్, కాంపోనెంట్ నిధులు ఇతర పథకాలకు మళ్ళించకుండా చూడాలన్నారు. ఆయా అంశాలపై చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, నిరుద్యోగులు, విద్యార్థులు మేధావులు, రైతులు, సామాజిక సంఘాలు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జిల్లా బీసీ నాయకులను అభినందిస్తున్న దృశ్యం

వైసీపీలో బీసీలకు సముచితస్థానం

ప్రజాశక్తి-బాపట్ల: వైసిపి పాలనలోనే బీసీలకు సముచిత గౌరవం లభిస్తుందని బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్లో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైసిపి బీసీ విభాగం బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం అభినందన కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడారు. బాపట్లలో బీసీల నాయకత్వాన్ని జిల్లా స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్యే కోన రఘుపతికే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ బీసీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పీటా వేణుగోపాల్, వికలాంగుల విభాగం చల్లారామయ్య, విద్యార్థి విభాగం యల్లావుల సోహిత్ యాదవ్లను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కర్లపాలెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, మాజీ ఎంపిటిసి పిన్నిబోయిన ప్రసాద్, సీనియర్ బీసీ నాయకులు యెనుముల భాస్కర్గౌడ్, న్యాయవాది లంబు సాంబయ్య యాదవ్, అంగలకుదురు టి నటరాజన్, భావపురి విద్యాసంస్థల డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం చీమకుర్తి కృష్ణ చైతన్య, కొమ్మనబోయిన ఫణి కుమార్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక ఐకేర్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలో అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పి టి మురళీకృష్ణ అన్నారు. మేకావారి వీధిలో పాత నాగరాజు కంటి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ను శనివారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంత ప్రజలకు ఆధునిక కంటి వైద్య సేవలను సేవా దృక్పథంతో అందించాలని సూచించారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణప్రాంత పేదలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ఫోకస్ ఐ కేర్ సెంటర్ను ప్రారంభించామని తెలిపారు. ప్రపంచ స్థాయి

కంటి హాస్పిటల్ను ప్రారంభిస్తున్న రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ, కమిషనర్ విజయ సారథి

ప్రమాణాలతో కంటి పరీక్షలు, లేజర్ పద్దతి ద్వారా కంటి శుక్లాలకు ఆపరేషన్లు చేయటం, నల్లగుడ్డు పైన పొర ఆపరేషన్, కళ్లజోడు వాడకుండా లాసిక్ ఆపరేషన్లు తక్కువ ధరలకు చేయనున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, సిబ్బంది పాల్గొన్నారు.

కొలచనకోటలో రాష్ట్ర కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-మద్దిపాడు: మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొలచనకోట గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలను ఈ కార్యక్రమంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎస్ రాజ్యలక్ష్మి, ఉప వైద్య అధికారి మాధవిలత, స్థానిక డాక్టర్ డి మానస, ఆనంద్ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య - గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రజల గొంతుకను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య అన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ రంగానికి లొంగిపోయి ప్రజల ఆస్తులను కారుచౌకగా అప్పజెబుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు కోల్పోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం లేదన్నారు. తద్వారా నిరుద్యోగం పెరిగి ప్రతి కుటుంబం ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటుదని తెలిపారు. పెరుగుతున్న ఎరువులు, పురుగు మందుల ధరలతో వ్యవసాయం గిట్టుబాటు గాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులను ప్రభుత్వాలు ఆదుకోవడం లేదన్నారు.,ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి విద్యావంతులను శాసన మండలికి ఎన్నుకునే అవకాశం విద్యావంతులకు వచ్చిందని తెలిపారు. విద్యావంతుల పక్షాన పిడిఎఫ్ బలపరిచిన మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తంగిరాల వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్ : కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో ఒంగోలు డెయిరీ విశ్రాంత ఉద్యోగి, సిఐటియు నగర అధ్యక్షుడు రాంబాబు అద్యక్షతన ఒంగోలు డెయిరీ విశ్రాంత , విటిఎస్ ఉద్యోగుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు చట్టసభల్లో ఆ ప్రజా ప్రతినిధులు ధోరణి చూస్తుంటే ఈ పదవులు డబ్బు సంపాదన కోసమే అన్నట్లుగా ఉందన్నారు. అర్థవంతమైన చర్చ, ప్రజా, ఉద్యోగ , కార్మిక సమస్యలు చర్చకు రాకుండా నిరంతరం ఒకరిపై ఒకరు అరుచుకునే వేదికలుగా మారిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజాధనం , ఆస్తులు లూటీ, ప్రకతి వనరులను ధ్వంసం చేస్తున్నారన్నారు. రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కి తమ స్వార్థం కోసం పదవులను ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కాంట్రాక్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యటం మరచిపోయారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా అమలుకు నోచడం లేదన్నారు. ఈ పరిస్థితులలో చట్ట సభల్లో కనీసం తమ వాణి వినిపించే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉందన్నారు. వీటిని కూడా కలుషితం చేయటానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయన్నారు. ఉద్యోగ కార్మికులు మార్చి 13న జరిగే శాసన మండలి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్ట సభల్లో మన వాణి వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. సిఐటియు నగర మాజీ కార్యదర్శి , డెయిరీ విశ్రాంత ఉద్యోగి జి.నరసయ్య మాట్లాడుతూ ఒంగోలు డెయిరీని నాశనం చేయటంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు తమ వంతు సహకారం చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో విశ్రాంత, విఆర్ఎస్ ఉద్యోగులు కె. శ్రీను, నరసింహారావు , సాయిబాబు, బ్రహ్మయ్య, వెంకట్రావు ,శేషయ్య , ప్రసాద్, శ్రీను, జి.నారాయణరావు పాల్గొన్నారు.


బల్లికురవలో ప్రచారం నిర్వహిస్తున్న వి.కృష్ణయ్య

ఒంగోలులో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

టంగుటూరు : ప్రజా సమస్యలపై నిస్వార్థంగా పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపంచాలని కోరుతూ టంగుటూరులో ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రైతుకూలీ, నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడగలిగేది పిడిఎఫ్ అభ్యర్థులేని తెలిపారు. పట్టభద్రులు తూర్పు రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేశపోగు మోజెస్, వివిధ ప్రజాసంఘాల నాయకులు టంగుటూరి వెంకట్రావు, మల్లాల యానాది, కొల్లాబత్తిన శ్రీనివాస్, .నారాయణరావు, కె.దాసు, సాల్మన్ పాల్గొన్నారు.

చీమకుర్తి : ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,ప్రజాసంఘాలు బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడవెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గ్రానైట్ కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు నాయకులు కనకరాజు, శర్వణం, ప్రసాదు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బలమైన పార్టీ నిర్మాణానికి కృషి

సిపిఎం సీనియర్ నేత పమిడి కోటయ్య వర్ధంతిలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సిపిఎం సీనియర్ నాయకులు పమిడి కోటయ్య ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణానికి కృషి చేద్దామని సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పిలుపునిచ్చారు. సుందరయ్యభవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షతన పమిడి కోటయ్య వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ పమిడి కోటయ్య జిల్లా పార్టీ నిర్మాణంలో చాలా కీలకపాత్ర పోషించారన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి కోటయ్య ఉద్యమ ప్రస్థానం మొదలైందన్నారు. అనంతర కాలంలో ఒంగోలు తాలుకా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పొందూరు గ్రామ సర్పంచిగా ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. తరువాత ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ ఒంగోలు తాలుకా కార్యదర్శిగా పనిచేసి ఉద్యమాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. సిపిఐ చీలిన తరువాత కోటయ్య ఒక్కరే సిపిఎం వైపు నిలబడి పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. తవనం చెంచయ్యను, సూరాపాపిరెడ్డిని సిపిఎం వైపు తీసుకు వచ్చారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అనేక మందిని పార్టీలోకి తీసుకురావడమే కాకుంగా పార్టీ నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సిద్ధయ్య మాట్లాడుతూ పమిడి కోటయ్య విద్యార్థి ఉద్యమం నుంచే ఉద్యమాల్లో పాల్గొనేవారని తెలిపారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు యువ కార్యకర్తలను పార్టీలోకి తీసుకు వచ్చి అనేక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పమిడి కోటయ్య జీవితాన్ని పార్టీ శ్రేణులంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ పమిడి పోటయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టీ శ్రేణులు కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, ఎస్‌కె.మాబు, నగర కార్యదర్శి జి.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, పార్టీ నాయకులు ఎస్. అనీల్, జి నరసయ్య, సిహెచ్.జయప్రకాష్, ఉబ్బా కోటేశ్వరరావు, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, కెఎఫ్.బాబు, అత్తింటి శ్రీనివాసులు, బి.వెంకట్రావు, ప్రవీణ్, ఎస్‌కె. అమీర్, గురుస్వామి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **టంగుటూరు :** సిపిఎం సీనియర్ నాయకులు పమిడి కోటయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కోటయ్యకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు, మండల కన్వీనర్ వేశపోగు మోజెస్ తెలిపారు. పమిడి కోటయ్య 3వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీని నిర్మాణం చేసిన మొట్టమొదటి వ్యక్తి కామ్రేడ్ పమిడి కోటయ్య అన్నారు. పోరాటాల ద్వారా వచ్చిన ప్రజలను కమ్యూనిస్టు పార్టీ వైపు తీసుకురావడంలో కోటయ్యది కీలక పాత్ర అని తెలిపారు. ప్రజా పోరాటాల ద్వారా పీడిత వర్గాల సమస్యల పరిష్కారానికి ఎనలేని కషి చేసిన పమిడి కోటయ్య ఆదర్శనీయులని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.సుబ్బారావు, జి.అంకయ్య, ఎం.యానాది, పి.శ్రీను,కె. కిరణ్, రఘురామ్ పాల్గొన్నారు.

ఒంగోలులో పమిడి కోటయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

టంగుటూరులో నివాళులర్పిస్తున్న నాయకులు